
# ప్రేమబంధం

### పెదిరెడ్ల మహేశ్వరరావు



'శ్రీ' సారీ.'గుమ్మందాటబోతూ భుజంతో ఢీకొట్టి ఆమెకు క్షమాపణ చెప్పాడు శంకరం. ఆమె నిర్ల క్ష్యంగా చూస్తూ కదిలిపోయింది ఆ నిర్లక్ష్యపుచూపు శంకరం సున్నిత హృదయాన్ని కలుక్కు మనిపించింది అబ్బ! ఎంత పొగరు..." గొణుక్కుంటూ సాగిపోయాడు. "ఛీ! కవీపం నెవ్వర్ మైండ్ చెప్పాలన్నా తెలియదు". విసుక్కున్నాడు

రోడ్డుమీద నడుస్తున్నాడు కాని. ఆలోచనలన్నీ ఆమెచుట్టూ ముసురుకొంటున్నాయి.

రెండు నెలల్రకితం తమయింట్లో ఒక లెక్చరరు కుటుంబం దిగింది. మొదటతను పోర్షను అద్దెకివ్వటానికి ఒప్పుకోలేదు కాని. తల్లి ప్రోద్బలంవల్ల 'సరే' ననక తప్పలేదు.

ఆ లెక్చరర్‌కు ఒక్కతే అమ్మాయి. ఇంటర్ చదువుతూంది పేరు మాధవి ఆమె సోగకన్ను ఆమెకు వింతైన అందం. ఎప్పుడూ ఆ కనులలోనికి చూడాలనిపిస్తుంది . అతనికి. కాని. ధైర్యం చాలడం లేదు. ఆమెతో మాట్లాడాలని ఎన్నోమార్లు ప్రయత్నించాడు. కాని అవకాశం కలిసిరాలేదు. అవకాశం కోసం ఆపేక్షతో ఉపేక్షించి. తతీక్షతో నిరీక్షించాడు. ఒకటే. అరామాట్లాడి తప్పుకుంటూంది . పలకరిస్తే...ఇవాళరాత్రి బాగా ఆలోచించి. ఒక నిర్ణయానికొచ్చాడు . అదే ..ఆమెతో ఎలాగైనా మాట్లాడాలి-ఆలోచనలు చెదిరిపోయాయి. ఎదురుగా రొదచేస్తూవస్తున్న లారీశబ్దంతో. టైము చూసుకున్నాడు. తొమ్మిదిన్నరకు రెండునిమిషాలు తక్కువుంది. అరె! కాలేజీ టైమయిందే! చేతిలోని పుస్తకాన్ని మరో చేతిలోనికి మార్చుకుంటూ తొందరగా నడవసాగాడు

క్లాసులో కూర్చున్నాడేకాని. మనసు లెక్చరర్ మీదలేదు. ఆలోచనలతో తలబరువెక్కింది లెక్చరర్‌ని అడిగి బయటకువచ్చాడు. కొద్దిసేపు అటూ, ఇటూ పచార్లుచేశాడు. అతని ఆలోచనలకు దారి. తెన్నంటూలేవు వాటికి అంతం కనిపించటం లేదు తటుక్కున అతనిమెదడులో మెరుపులాంటి ఆలోచన వచ్చింది అవును.. తనామెను ప్రేమిస్తున్నాడు ఆమె చల్లనిచూపులకోసం అనుక్షణం తపిస్తున్నాడు. కొంత రిలీఫ్ దొరికింది . అతని ఆలోచనాశకటం ఒకగాడిని పయనించేసరికి.

దగ్గరగానున్న రెస్టారెంట్ లోనికెళ్ళి టీ త్రాగాడు. విల్స్ సిగరెట్టు వెలిగించాడు. సుడులుసుడులుగా పొగ వదులుతూ ఆ పొగలలో. ఆమెను నూహించి నవ్వుకున్నాడు చిన్నగా! కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి బయలేరాడు.

కిటికీ గుండా ప్రకృతిని తిలకించసాగాడు. ప్రశాంతంగా శంకరం. అలా చూస్తుండగానే నిప్పులు చెరిగే సూర్యుని మేఘాలు క్రమ్మేశాయి. ఆకాశం నిండా ఆవరించిన మేఘాలు గాలి వాటుకి పయనిస్తున్నాయి. భూమంతా నీడ పరచుకుంది. పిల్ల తుంపరచే బరువుగా నున్న గాలి శంకరం ముఖాన్ని ముద్దాడింది మృదువుగా కొద్ది క్షణాల్లోనే కుంభవృష్టి వర్షించ బోయేట్లుంది బద్ధకంగా లేచి. కిటికీ తలుపులు మూశాడు. తన ప్రతిబింబాన్ని అద్దంలో చూచుకొన్నాడోసారి. కూని రాగంతో హిందీ సాంగ్ పాడుకుంటూ, తను సగం చదివి

---

ప్రయోజనాన్ని సాధించడ.పాఠకులపై Impact కలగచేయటం సాధ్యంకాదు అనుకునేవాణ్ని. కానీ ఓసారి ఓ రచయిత మిత్రుడు "అదిపొరపాటు భానుమతి లైటర్‌వేన్ రచయిత్రే కదా. మరి ఆమె "రోడ్డు రోలర్" చదువు తెలుస్తుంది. అది లైటర్ వేన్‌లోనే రాసినా పాఠకుల హృదయాలపై Seri ous impact కలుగ చేస్తుంది ' అన్నాడు ఆ కథ చదివిన తర్వాత అయన చెప్పేది నిజమే నని పించింది.

★


మీకు సంతానం లేదా!



మా సలహా సంప్రదింపులచే. భారతదేశములో పలు ప్రాంతముల సోదరీమణులు సంతానవతు లయి పంపిన యోగ్యతాపత్రములు గలవు.

ఉచిత - సలహా . వివరములకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద. రామాలయంవీధి
తెనాలి . 2

వదిలి వెళ్ళిన ముప్పాళ రంగనాయకమ్మ గారి రచయిత్రి కోసం వెతక నారంభించాడు. కనిపించ లేదు.

"ఛీ! ఎక్కడ పెట్టిన వస్తువక్కడుండదు! ఏం కొంపో! ఏమో కొడుకు చీత్కారానికి వంటింట్లోంచి చేతులు తుడ్చుకుంటూ వచ్చింది తల్లి.

"ఏమిట్రా అది! ఏమయిందని "విసుగ్గా అడిగింది

"ఇంకేం కావాలి! ఇక్కడ పెట్టిన నవలేది!" దాదాపు అరిచాడు.

"అంత మాత్రానికే అలా అయిపోతావేంరా! ఇందాక ఆ అమ్మాయి వచ్చింది - పట్టుకెళ్ళి నట్లుంది .."

"ఏ అమ్మాయి!" కుతూహలంగా అడిగాడు

"ఆ అమ్మాయేరా! మాధవి" అయితే మాధవి కూడ యివాళ కాలేజి కెళ్ళలేదా ..! పోనీలే, తన కెందుకు! వీక్లీ చూడడంలో నిమగ్నమయ్యాడు శంకరం. తల్లి తన పనిలోనికి వెళ్ళిపోయింది.

మృదుపదధ్వనివిని, తలెత్తాడు శంకరం. ఆమే!... మాధవి. గుమ్మం దగ్గర నిలబడివుంది. 'రండి' తియ్యగా పలికాడు అమె నడిచింది... అది నడక రాలేదు - మయూరి నాట్యంలా వుంది. అమె తలెత్తిచూసింది... అదిచూపు లాలేదు - చల్లని దేవత కరుణా వీక్షణలావుంది. అమె టేబులుమీద రచయిత్రి పుస్తకం వుంచింది 'క్షమించండి" వెను తిరగబోయింది అప్రయత్నంగా ఆమె చేయి పట్టుకున్నాడు శంకరం "ఎందుకు"! ఆమె కనులలోనికి చూస్తూ అన్నాడు. ఆమె కనులు దించుకుంది. సల చూపులు చూస్తూ అంది.

"ఇవాళ నీరసంగా వుండి కాలేజీ మానేశాను. ఏం తోచక మీ రూంలోకి కొస్తే నవలకనిపించింది తీసుకెళ్ళాను. దానిగురించి మీరు బాధపడ్తారు అందుకని!"

"రంగవల్లిక"




గోలి శంకరరావు, తెనాలి.

కనిపించకపోతే విసుక్కున్నాకాని మిరు తీసుకెళ్ళి నందుకు కాదులెండి. చదువుకోండి - ఫర్వాలేదు.'

'మరి... నా చేయి వదుల్తారా!" సిగ్గుపడుతూ అంది.

"ఓ...సారీ!' సిగ్గుతో వదిలేశాడు. ఇంతసేపూ తనామె చేయి పట్టుకున్నట్టు గుర్తేలేదు. ఆమె నవ్వుతూ పుస్తకం తీసుకొని వెళ్ళిపోయింది.

ఏవో తెలియని తీయని ఊహలు కలిగాయి శంకరానికి వీక్లీ చదవాలనిపించలేదు. వీక్లీ మూసి, తీయని కలలకోసం బెడ్ పై వాలిపోయాడు

గోడ గడియారం నాలుగు కొట్టడంతో ఉలిక్కిపడి లేచాడు శంకరం. గార్డెన్ లో నుండి కిటికీ గుండా అమె తననే చూస్తుంది తను చూసేసరికి ఆమె చటుక్కున ముఖం తిప్పుకుంది వర్షం వెలిసింది. నీటి బిందువులతో తడి వున్న పూల మొక్కలు ఉల్లాసంగా గాలికి ఊగుతూ నాట్యం చేస్తున్నాయి ఆ పూల మొక్కలమధ్య మాధవి ప్రకృతి కన్యలా, దివినుండి అతనికోసం దిగి వచ్చిన దేవతలా, అందానికి ప్రతిరూపంగా మెరిసి పోతూ కన్పించింది మిసిమి యవ్వనభారంతో అర విరిసి సువాసనలీను మల్లెపూవులా అగుపించింది. "ఏమండీ పిలిచాడు. ఆమె ఇటు తిరిగి అర మోడ్పు కన్నులతో అతనివంకచూసింది. శంకరం చలించిపోయా డామె చూపుల తాకిడికి "ఆ ఎర్ర గులాబీ చూడండి! మీలాగే ఎంతో అందంగా నవ్వుతున్నట్లు వుంది కదూ" కొంచెం ధైర్యం చేశాడు

'ఉహూఁ మీలాగే బొద్దుగా, ముద్దుగా లేదూ!' ఠక్కున అని బెదిరిపోయింది. తనన్నది మళ్ళీ. మళ్ళీ నెమరువేసుకుంది అయనేమను కొంటాడూ! ఎందుకన్నానా? అని బాధపడింది. భయపడింది. సిగుపడింది బుగ్గలు సిగ్గుతో కెంపువన్నెను దాల్చగా లోనికి పరుగెత్తబోయింది.

'మాధవి! ఇలారా!" దగ్గరకువచ్చిందామె! 'వలపు చిలిపిరి దాగమన్నా దాగదు. దాదా లంటే సాధ్యంకాదు. మీతో ఎన్నో విషయాలు మాట్లాడాలి అలా వస్తారా గోదావరి ఒడ్డువరకు వెళదాం!"

వెళ్ళగూడదనుకుందామె కాని, ఆమెలో దాగివ ఏ అంతరశక్తో 'ఊఁ" అనిపించింది.

ఇద్దరూ చాలా దూరం నడిచారు నీటి ఒడ్డున పచ్చగా, గుబురుగావున్న ఒక చెట్టుక్రింద కూర్చున్నాడతడు-ఆమెనూ కూర్చోమంటూ ఆమె ఒడిలో తలజేర్చి, ఎన్నోవిషయాలు చెప్పాడతడు. వారిద్దరూ ఒకరిలో ఒకరు ఒదిగిపోయి. హృదయాలు విప్పి, ఎన్నో ...ఎన్నో విషయాలు చర్చించుకున్నారు ఆ ప్రశాంత వాతావరణంలో గోదావరితల్లి వారిద్దరి మనసులను ఏకం చేసింది.

ప్రేమ విచిత్రమైనది- ప్రేమ అనంతవిశ్వంలో నిసార... ప్రేమ లేకపోతే ప్రతి మనిషి .. మనిషిగా బ్రతుకలేడు. యువతీ యువకుల పరస్పర ప్రేమనేది సృష్టి వైచిత్ర్యంలో అపూర్వం అదొక విచిత్రానుభూతి.

ఉదయభానుని కాంతిరేఖలు ఆకాశంలో వ్యాపి

రాయి కాకులు కావు కావుమంటూ తమడ్యూటీ నిర్వర్తిస్తున్నాయి. వాటిగోల భరించలేక దిగ్గున లేచి కూర్చున్నాడు శంకరం. "అబ్బా! చాలా పైమయిందే! గొణుక్కున్నాడు.

ఊఁ! రాత్రింబగళ్ళు కలలుగంటూంటేసరి. టైమేం తెలుస్తుంది"- చిలిపిగా అంది మాధవి.

ఓయబ్బో! అవునుమాధవి! ఉదయమే పెళ్ళికూతురులా ముస్తాబయ్యావేమిటి విశేషం?"

"మా పెదతండ్రిగారింటికి వెళ్తున్నాను. మా అక్కయ్య వొచ్చిందంట! సంవత్సరానికోసారి వస్తుంది, అందుకే.. ఒకసారి చూసొద్దామని... మానాన్నకూడ వెళ్ళమన్నారు మరి నీ అనుమతి కోసం ..'

"వద్దు శంకరం కంఠం ఖంగన మ్రోగింది.

"ఒక్కరోజే, ఒక్కరోజుండి మళ్ళీవచ్చేస్తాను ప్లీజ్...' అర్థించింది మాధవి

'నువులేకపోతే ఒకరోజుకాదుకదా-ఒక్కక్షణం కూడ వుండలేను. ప్లీజ్...వెళ్ళొద్దు మాధవి."

"అంతేనా? నీ నిర్ణయానికి తిరుగులేదా శంకరం!"

"అంతే!" దృఢంగా పలికింది శంకరం కంఠం.

చర, చరా వెళ్ళిపోయింది మాధవి. ఏదోపని మీద తరువాత రెండు మూడుసార్లు తమ పోర్షను లోనికొచ్చినా, మాట్లాడలేదు..సరికదా... కన్నెత్తి చూడలేదు. శంకరం మనస్సు వికలమైంది శంకరం సున్నిత హృదయం ఆమె తిరస్కారాన్ని సహించలేక పోయింది

ఏదో పనిమీద మాధవి వచ్చి. అమ్మ లేక పోవడంవల్ల తిరిగి వెళ్ళిపో బోయింది, శంకరమామెను కదల నీయలేదు ..గట్టిగా పట్టుకొని, కూర్చో బెట్టాడు "మాధవీ! ఎంతరాతి గుండె మాధవీ నీది! నన్ను పరాయి వాడిలాచూచి, నన్ను తప్పుకొని తిరిగితే - క్షణకాలం కూడా ఆగలేనని తెలిసీ, అలా ప్రవర్తిస్తున్నావా? నీ ఆనందమే నా ఆనందం మాధవి నీ యిష్టం . అలాగే వెళ్ళిరా!

మాధవి చిరునవ్వుతో సెలవు తీసుకుంది. తను ఒక్కరోజే వుండి. తిరిగి వస్తానని మరీ, మరీ చెప్పి వెళ్ళింది

ఆమె వస్తానన్న రోజు శంకరం నదివొడ్డు కెళ్ళాడు. పక్షులు తమ గూళ్ళకు తాము చేరుకున్నాయి భాస్కరుడు కొండల మాటుకి జారిపోయాడు-అయినా మాధవి రాలేదు ఆశతో వచ్చిన శంకరానికి నిరాశే ఎదురైంది. గూటికి యింకా చేరుకోని తన ప్రేయసికోసం గోరువంక పిచ్చిగా అరుస్తూ ఎదురుచూస్తోంది. నవ్వుకున్నాడు శంకరం విషాదంగా భారంగా ఇంటివేపు అడుగులు వేశాడు.

రెండవరోజూ అలాగే నదిఒడ్డుకెళ్ళాడు శంకరం సూర్యభగవానుడు తన యధావిధి నిర్వర్తించాడు. కాని. మాధవి జాడలేదు. మొదటిసారిగా మాధవి మీద కోపమొచ్చింది శంకరానికి తనామెను అంత గాఢంగా ప్రేమించినందుకు తనను నిందించుకున్నాడు. తమని కలిపినందుకు భగవంతుని నిందించాడు. అయినా . ఫలితం శూన్యం .. మాధవి రాలేదు. మాధవి లేనిలోటు కొట్టొచ్చినట్టు కప్పిపుచ్చటనికో - ఒకవేళ తను మజ్నూ ఐపోతాడేమో పిచ్చిగా నవ్వుకున్నాడు - తన ఆలోచనకు.

మూడవరోజు - దేవుని గుడికెళ్ళాడు. మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థించాడు. తనతో దేవుడు చెప్పినట్టున్నాడు . ఇవాళ తనమాధవి తప్పకుండ వస్తుందని ఒక దృఢనిశ్చయాని కొచ్చాడు నదిఒడ్డుకెళ్ళాడు.

ఆమె తనను విడిచి వుండలేదు ఆమెకూడ బాధపడుతూనే వుంటుంది రాకపోవడానికి ఏవేవో కారణాలుండవచ్చు

అవలిఒడ్డున పడవ బయలుదేరింది - 'ఆ పడవలో తన మాధవి వుంటుంది, తప్పకుండ వుండితీరుతుంది అతని మనస్సు ఘోషించింది.

పడవ సగంలోని కొచ్చింది గాలి ఉధృతంగా వీచింది ఉత్తుంగ తరంగాలు లేచి పడుతున్నాయి పడవ హంసలా ఊగుతూ, వస్తుంది 'ఇప్పుడు పడవ కేమైనా ప్రమాదం సంభవిస్తే!" అతని మనస్సు కీడు శంకించింది లేదు... అలా జరగడానికి వీల్లేదు - అలా జరిగితే తను బ్రతుకలేడు తన మాధవికోసం తనూ నీటిలో దుముకుతాడు. పడవకు ప్రమాదం సంభవించకుండ చూడమని తన యిష్టదైవాన్ని ప్రార్థించాడు మాధవి తను రాక పోవడానికి కారణాలు చెబుతూ క్షమించమంటుంది - తను ముందే జాలి చూపకూడదు... కొద్ది సేపు బెట్టు చేయాలి - తరువాత మృదువుగా మందలించాలి

శంకరం భావనా తరంగాలు ఒక దరిచేరక మునుపే పడవ సురక్షితంగా దరిచేరింది. భగవంతుని కృపా! అని మాధవి వచ్చింది. తను నవ్వుతూ ఎదురేగాడు. ఆమెకూడ నవ్వుతూ, ఏవేవో విషయాలు చెబుతూ దారితీసింది. కాని, ఆమె... తన ఆలస్యానికి కారణం చెప్పి, క్షమాపణకోరలేదు, శంకరానికి ఆశా భంగమయింది, కొంచెంగా బాధ పడ్డాడు. కాని, అది ఎంతోసేపు నిలువలేదు. ఆమె చిరునవ్వుతోనే అతని హృదయంలో సంతోషం నెలకొంది.

గోరువంకజంట సరసాలాడుకొంటూ, ఉల్లాసంగా కేరింతాలు కొడుతున్నాయి శంకరం నవ్వాడు - సంతోషంగా

మే ఐ కమిన్ మేడమ్" ఉలిక్కి పడిందామె. సడన్లీ లేచి నిలుచుంటూ, అంది మాధవిచేతిలో బ్రష్‌వుంది ఏదో చిత్రం స్కెచ్ గీస్తున్నట్టుంది.

"మాధవీ నువ్వు చిత్రకారిణివి గూడానా!!" ఆశ్చర్యంతో అడిగాడు. తనింతవరకూ వూహించనైనా ఊహించలేదు!

"ఏదో . అంతంతమాత్రమే.. ఉబుసుపోనప్పుడల్లా గీస్తుంటాను"

"ఇప్పుడేం గీయదలుచుకున్నావ్!" కుతూహలంగా

రాధాకృష్ణుల బొమ్మ గీద్దామనుకుంటున్నాను"

"ఓహో! వండర్... ఇదిగీసి, నాకు ప్రజెంటు చేయగలవా?"

"ఆశకు అంతుండాలి....సరే. ప్రయత్నిస్తాను" బెంగగా అంది

ఏమిటా తలబిరుసు సమాధానం... నీకోసమే గీస్తున్నానని చెప్పగూడదూ.

'ఇవాళ రాత్రి పదికొండున్నరకు తోటలో కలుస్కుందాం మాధవీ! వస్తావుగా" చిలిపిగా చూస్తూ అన్నాడు.

"ఊహూఁ!రాను! రావలసిన అవసరంకూడలేదు." మొండిగా అంది మాధవి.

"ఎందుకు రావు."

"అది - నాయిష్టంతోపని..." పెంకె సమాధానం

శంకరం హతాశుడయ్యాడు. "అయితే ... నన్నిడిచికూడా వుండగలవా?"


ఓహో! ఉండలేనేం?"

శంకరం అహం దెబ్బతిరిగి చిన్నప్పటినుండి తిరస్కారం ఎరుగని అతని హృదయం గాయపడింది తనమాధవేనా యిలా అంటూంది? అక్కడుండటానికి మనసొప్పలేదు భారంగావచ్చి. తూలుతూ బెడ్ పై పడిపోయాడు వాళ్ళపెదతండ్రిగారింటికి వెళ్ళొచ్చిననాటినుండి మాధవి ప్రవర్తన మారిపోయింది . తననిచూస్తేనే ఉల్లాసంగా మాటాడే మాధవి...తనుకనిపిస్తే తప్పుకుంటూంది. ఎందుకలా మారిపోయింది? అర్థంకానిప్రశ్న. గుండెను తొలిచేసే ప్రశ్న. ఆమె తననెందుకు బాధపెట్టడానికి చూస్తుంది? తనకు ప్రతివిషయంలోనూ ఎందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తోంది? ఆమె నొక క్షణం చూడకపోతే తనుండలేడే! ఆమె ఒకనిమిషం కనిపించకపోతే పిచ్చెత్తినట్టు తిరుగుతాడే! మరి... తన్నెందుకు మాధవి యిలా చేస్తూంది - ఎడతెగని ఆలోచనలు.. సిగరెట్టుమీదసిగరెట్టు ఊదేస్తున్నాడు. కాని తన ఆవేదనకు ఊరట అగుపించలేదు.

శంకరం ఆ రోజు భోం చేయలేదు. భోజనానికి లేవమంటే కసురుకున్నాడు తల్లిని. ఇవాళ తనకు ఆకలిగా లేదని చెప్పి. అలాగే పరుండిపోయాడు.

"భగవాన్! ఆమెతో తన్నెందుకు కలిపావ్.

(మిగతా 44వ పేజీలో)

దీర్ఘరోగులకు

# ఉత్తమ వైద్యము

హస్తప్రయోగం . అవయవము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి. శుక్లనష్టము నపుంసకత్వము. ఉబ్బసము (దమ్ము). బోదకాళ్ళు, కుష్టు. బొల్లి, చర్మవ్యాధులు. కఱ్ఱపువాప్పు. చెవుడు — పోస్టుద్వారా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

టి. బి. రోడ్ - తెనాలి.

ఫోన్ నెంబరు 551

బ్రాంచి: 8-డి. శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

థం వ్యవహరిస్తోందని, మధ్యంతర ఎన్నికల దగ్గర నుండీ భారతదేశంలో అమెరికా కొమ్ముకాగా కాచేవర్గాలు, భారత ప్రధానిని తీవ్రంగా విమర్శించాయి కమ్యూనిష్టు 'భూతాన్ని' చూపి, ప్రధాని పట్ల వ్యతిరేకత పెంచడానికి ఆ వర్గాలు ప్రయత్నించి విఫలమయ్యాయి. బంగ్లాదేశ్ సమస్యపై భారతదేశం అనుసరించిన విధానాలతోనూ అమెరికా అనుసరించిన అపసవ్యపైఖరితో ఈవర్గాలు మౌనం వహించక తప్పలేదు.

సోవియట్ రష్యావల్లనే కాల్పులవిరమణ జరిగిందని, నిక్సన్ చెప్పడం, సోవియట్ పై అభిమానంతో కూడకాదు. భారత - సోవియట్ రష్యాల మైత్రికి భంగం వాటిల్లచేయాలనేది ఎత్తుగడ మరో విధంగా భారతప్రభుత్వం మాస్కో చెప్పుచేతల్లో నడుస్తోందని, అది శ్రేయస్కరం కాదని తమ వర్గాలకు నిక్సన్ చెప్పదమన్నమాట.

అయితే ఈ విషయంలో కూడా నిక్సన్ కూ, భారతదేశంలో అమెరికా కొమ్ముకాగా కాచే వర్గాలకూ మరల ఆశాభంగం కలుగకతప్పదు

భారతదేశాన్ని ఏదోవిధంగాఏకాకిని చేస్తే, చివరకు తనవద్దకు రావలసివచ్చేస్థితిని కల్పించాలని నిక్సన్ ఆశయం.

అయితే భారతప్రధాని. నిక్సన్ ప్రకటనకు ఘాటుగానే సమాధానం చెప్పారు.

ఇట్లాంటి బెదరింపులకు తానుగాని, భారతదేశంగాని లొంగేదిలేదని, భారతదేశం విదేశీసహాయాన్ని ఇకముందు స్వీకరించవలసి కోలేదనీ ఆమె ఘంటాపథంగా చెప్పారు, కాల్పుల విరమణకు భారతదేశంపై సోవియట్ రష్యా ఎట్టి ఒత్తిడి చేయలేదనీ, అదేవిధంగా సోవియట్ రష్యాను భారతదేశం ఎట్టిహామీని అడుగలేదని ఆమె చెప్పారు. తనకుగాని, భారతదేశాన్నిగాని అమెరికా అర్థం చేసుకోలేకపోతే, భవిష్యత్తులో ఈ రెండు దేశాల సంబంధాలు ఏ విధంగా ఉంటాయో తాను చెప్పలేనని ఆమె చెప్పారు.

దక్షిణాసియాలో డల్లెస్ విధానాలు కొనసాగిస్తున్న నిక్సన్ ప్రభుత్వ వైఖరిని ఆమె నిశితంగా ఖండించారు.

## అమెరికా గూఢచారి కార్యకలాపాలు అరికట్టాలి

భుట్టో ప్రకటనలూ, అమెరికా, చైనా వైఖరుల దృష్ట్యా భారత ప్రభుత్వం, అత్యంత మెలకువతో వ్యవహరించడమే చాలదు, తన గూఢచారి వర్గాలు పంపిన సమాచారాన్ని బట్టి భారత దేశానికి దురాక్రమణ చింతన ఉందని తాను విశ్వసిస్తున్నట్లు నిక్సన్ చెప్పాడు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం గట్టిగా గమనించాలి.

భారత దేశంలో అమెరికా గూఢచారి కార్యకలాపాలు అత్యంత స్వేచ్ఛగా ఎప్పటి నుండో సాగుతున్నాయి. అయినప్పటికి భారత ప్రభుత్వం వాటిని గురించి ఎన్నడూ పట్టించుకోలేదు. కాని ఈ నాడు మన దేశ భద్రత దృష్ట్యా, అమెరికా వైఖరి దృష్ట్యానూ, అమెరికా గూఢచారి కార్యకలాపాలను అరికట్టే గట్టి చర్యలు భారత ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి, ఎందువల్లనంటే భారత ప్రభుత్వ శాఖల్లోగల ఉన్నతాధికారుల మొదలు కొన్ని బలమైన స్వార్థ శక్తుల అండదండలు అమెరికా కున్నాయి. బహుశా నిక్సన్ ధీమా కూడా అదే అయి ఉంటుంది. కనుక భారత ప్రభుత్వం అమెరికా గూఢచారి కార్యకలాపాలను అరికట్టడంలో ఏమాత్రం అలక్ష్యం ప్రదర్శించినా, మన దేశ భద్రతకు ముప్పు కల్గుతుంది

భారత ప్రజల అండదండలు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉన్నాయి. భారత ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ఉపఖండంలో అమెరికా - చైనా - పాకిస్తాన్ కుతంత్రాలను భగ్నంచేయగల దని ఆశిస్తున్నాను.

★

# ప్రేమ బంధు

(15 వ పేజీతరువాయి)

మమ్మల్నెందుకు 'ప్రేమ' అనే బంధంలో కట్టి పడేశావు. ఇప్పుడామె ప్రవర్తన అలా మార్చేసి, తన్నెందుకిలా చిత్రహింసల పాల్జేస్తున్నావు. మనుష్యులనే మట్టి బొమ్మల్ని సృష్టించి, వారిని మొదట ఆడించి, పిదప ఏడిపించి నవ్వుకుంటావు. ఎందుకు మాపై నీ కంత కక్ష? మమ్మగాధంలోకి త్రోసి, నువు ఒడ్డునజేరి, గుండెలదిరేలా కులాసాగా నవ్వుతావెందుకు? మా హృదయాలు ముక్కలవుతుంటే. నువు హృదయం నిండుగా నవ్వుతావు. ఇదేనా నీకు వింత ఆనందం?" కనుపించని భగవంతునికి తన గోడు నివేదించుకున్నాడతడు. ఆమె అనురాగం - ఆప్యాయత, తనొక్కడికే దక్కాలి. మరొకరిమీద ఆమె ఆప్యాయత చూపితే తను సహించలేడు. "భగవాన్! ఆమెను మరిచిపోగలిగేంత శక్తి నాకెందుకు ప్రసాదించలేవు? ఆమెను నా భావాల కనుగుణంగా, నాదిగా చేసేశక్తి లేనపుడు - తమని ప్రేమ బంధంలో యిరికించడానికి ఎవడిచ్చాడు నీకీ హక్కు - నా హృదయాన్ని ముక్కలు చేసేందుకు ఎవడిచ్చాడు హక్కు!" పిచ్చిగా జుట్టుపీక్కున్నాడు. ఒకదరిచేరలేని ఆలోచనలు, స్మృతులు ఊహలు.

కలతచెందిన మనస్సుని ఎప్పుడు నిద్రాదేవత తన ఒడిలోనికి చేర్చుకుందో తెలియదు.

కలలో భయంకరదృశ్యాలు - మాధవి నెవరో ముసుగుమనిషి లాక్కుపోతున్నాడు - తను వెంటబడాడు. వారితో స్టంటు చేశాడు. అలసిపోయి, అగాధంలో పడిపోయాడు మాధవి కెవ్వునఅరచి తనతోపాటు దూకింది - అగాధంలోకి తమిద్దరూ ఒకర్నొకరు పెనవేసుకుని, అంతిమ శ్వాసలనొదిలారు

కల చెదిరిపోయింది. దిగ్గున లేచికూర్చున్నాడు. జీరోవాల్టుబల్బు వెలుగుతోంది - బయటంతా చిమ్మచీకటి - కీచురాళ్ళధ్వని .. లైట్‌స్విచ్ వేశాడు. అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వెలుగుతున్నాయి జుట్టురేగి, చింపిరి చింపిరిగా పడివుంది. ముఖం గంభీరంగావుంది కళ్ళు మంటపుడుతున్నాయి. అతని ఆకారం అతనికే భయంగొలిపింది లైట్‌ఆర్పేసి, మంచంమీద పడ్డాడు.

అంతే ..వళ్ళు తెలియని నిద్ర పట్టేసింది. ఉదయం తొమ్మిదిన్నరకు లేచే సరికి, మాధవి. డాక్టర్. తల్లి, లెక్చరర్ ఎదురుగా కనిపించారు. తనకేమయిందో అర్థంకాలేదు. లేచి కూర్చోబోయాడు. 'లేవకు మిష్టర్! పడుకో! డాక్టర్ ధర్మా మీటరు చూస్తూ అన్నాడు. ఏం డాక్టర్ నాకేమయింది?' నీరసంగా అడిగాడు "ఏం లేదు కొంచెం ఫీవర్ రెండు రోజుల్లో తగ్గిపోతుందిలే" అనిచెప్పి ఏవో మందులురాసి. తెప్పించమని లెక్చరర్ కిచ్చాడు జ్వరంతోనున్న వారం రోజులూ మాధవి తనతోపాటు కాలేజి మానేసి, తన దగ్గరే కూర్చునుండేది.

జ్వరం తగ్గిన తరువాతరోజు సాయంత్రం నది ఒడ్డు కెళ్ళారు మాధవీ శంకరంలు. చల్లని వాతావరణంలో ప్రకృతి కన్య వడిలో తన ఆవేదనను సృష్టించేశాడు శంకరం

మాధవీ ఫకాల్ను నవ్వింది. అతనికేమి బోధపడలేదు.

"చూడు శంకరం! అరిటాకు ముల్లు మీద పడినా, ముల్లు అరిటాకు మీద పడినా దేనికి నష్టం!"

"అరిటాకుకే." అని సమాధాన మిచ్చాడు.

"స్త్రీ జీవితం అరిటాకు వంటిది. ఏ మాత్రం తొందర పడ్డా తన జీవితాన్ని తానే చేతులారా నాశనము చేసుకొంటుంది - తప్పటడుగు వేస్తే జీవితాంతం వరకూ "పతిత" అనే బిరుదుతో వెనక చేరి ఎత్తి పొడిచి మాట్లాడే ఈ మమత లెరుగని మనుష్యుల మధ్య. కృళ్ళి కృశించుతూన్న ఈ సమాజంలో విలువ నీడలేక నివచ్చనంలా తిరిగే కంటే ముందు జాగ్రత్త మంచిది కాదంటావా? చెప్పు శంకరం .. అందుకే అలా ప్రవర్తించవలసి వచ్చింది - కాని, నీ మీద ప్రేమలేక కాదు. శంకరం - ఏమని చెప్పను? నువే నా సర్వస్వం! నువు బాధపడితే నేను సహించలేను శంకరం! మనుష్యులు మారినా తనువులు దూరమైనా ప్రేమ బంధం మటుకు విడిపోదు ప్రేమకు చావులేదు, ప్రేమ సజీవమైనది. ఎప్పుడూ... కనీసం కలలోనైనా ఈ మాధవి నీదికాదని భ్రమించకు - నాలోని అణువణువూ నీ పేరే పలవరిస్తోంది, కాని, మనువులు కలిసేవరకూ ఓపిక అవసరం".

"ఓహ్! మాధవీ! నాకు తెలియకుండా నువ్వెంత ఎదిగిపోయావు ఆమెను తన కౌగిలిలో చేర్చుకుంటూ అన్నాడు "మాధవీ! ఎప్పుడూ యిలాగే వుండిపోదాం! సృష్టిలో మనకింకేమీ అక్కర్లేదు. నాకు నీవు, నీకునేనై ఒకరి ప్రాణంలో ఒకరమై హాయిగా జీవిద్దాం!" పారవశ్యంలో అన్నాడు. ప్రకృతి వికసించింది వారి అనురాగాన్ని చూసి. సిగ్గుపడి కొండలలోనికి జారిపోయాడు భాస్కరుడు.

★